# సత్యవాక్కు

## క్రైస్తవ మాసపత్రిక

**P.O. Box 80, KAKINADA-533 001**

*Editor* — **J.C. CHOATE**

*Managing Editor* — **JOSHUA GOOTAM**

***Pleading for restoration of pure New Testament Christianity.***

సంచిక 2 — సెప్టెంబరు **1980** — సంపుటి 1

## సంపాదకీయము

### చెప్పే అధికారము ఎవరి కున్నది?

మన జీవిత సమస్యలన్నిటిలో ఎల్లప్పుడు ఒక అధికార పరిమాణముతో మనము జీవించవలసి వచ్చుచున్నది. మన యిండ్లలో తండ్రి ఒక అధికారి. ప్రతి పోస్టాఫీసులోను ఇంత బరువున్న ఉత్తరానికి ఇన్ని పైసల స్టాంపుల నతికించవలెనని మనకు చెప్పేవారున్నారు. మార్కెట్టులో ప్రమాణము చొప్పున యున్న తూనిక రాళ్లు ఎల్లప్పుడు వినియోగించ బడుచున్నవి. అల్లే బట్టల దుకాణములో ప్రమాణము చొప్పున యున్న కొలబద్దలు వినియోగించ బడుచున్నవి. ఆఫీసులలోను, వ్యాపారసంస్థలలోను, పాఠశాలలలోను, పోలీసు సంస్థలలోను, సైనికదళములలోను ఆజ్ఞ లిచ్చుటకును, అమలు జరుపుటకును అధికారము గల వారొకరుండవలెను. అట్లు చేయుటలో అత డధికారి యని

గు_ర్తింప బడవలెను. మరియు అంగీకరించ బడవలెను. అయితే ప్రతి వాడు ఒక అధికారి యని, యజమాని యని, అతని మాటలే వినబడ వలెనని ప్రవ_ర్తించుచున్నప్పుడు, ఒక వ్య_క్తికి మరియొక వ్య_క్తికి మధ్య ఎల్లప్పుడు భేదాభిప్రాయము లున్నప్పుడు లేదా ఒక ప్రాంతమునకు మరియొక ప్రాంతమునకు మధ్య ఘర్షణ లున్నప్పుడు గందరగోళము, గొప్ప విపత్తు సంభవించును.

ఈ ప్రాథమిక సూత్రములను మత సంబంధ విషయాల్లో తప్ప అన్ని విషయములలోను మనము గ్రహించుకొందుము. అయితే ఎందు వలననో కాని మతసంబంధ విషయాల్లో ప్రతివాడు ఒక అధికారి యని మనము అభిప్రాయపడుచూ యుంటాము. మన భావములు, "ప్రత్యేక బయల్పాటులు", మానవ కల్పిత సూత్రములు అధికార పూరితమైన వని మనము అంగీకరించ ప్రయత్నించెదము. చెప్పే అధికార మెవరికి యున్నదో అనే సమస్యపై యున్న ఈ విభిన్న భావములను బట్టి చూస్తే క్రీస్తునందలి విశ్వాసులమని చెప్పుకొనే వారిలో యున్న అనేక సంఘములు, సంఘ నామములు, సిద్ధాంతములు, ఆచారములు ఏమంత ఆశ్చర్యము కావు.

మనము అడుగవలసిన ప్రశ్న యిది: మత సంబంధ విషయాల్లో చెప్పే అధికారము యెవరి కున్నది? క్రైస్తవ్యానికి ఒకే ఒక్క వ_క్త గాని, శిరస్సుగాని, అధికారిగాని యెవరైనా ఉన్నాడా? ఆధునిక కాల ములో విశ్వాసులందరు నడిపించబడునట్లు ఏదైనా కొన్ని వ్రాతల సంపుటిగాని, ఒక గ్రంథముగాని యున్నదా? ఈ ప్రశ్నలకు జవా బిచ్చుటకు ముందు, అందరి గొంతుకలకంటే పైగా వినబడే గొంతుక లేక స్వరము ఒకటి యుండవలెనను సంగతిని ముందుగా గమనించె దము. క్రైస్తవ్యము గౌరవించబడి ప్రపంచమందంతటా వ్యా_ప్తిచెందు నిమి_త్తము జీవము కలిగి యుండవలెనంటే దానికొక నాయకుడు లేక

శిరస్సు అంటూ ఒక దుండవలెను. మరియు గ్రంధములకు గ్రంథము, గ్రంథము లన్నిటిపైనను ఉన్న గ్రంథము, బైబిలు. అన్ని గ్రంథములను మించి దానిని మాత్రమే అంగీకరించవలెను. అప్పుడు మాత్రమే నేటి కాలపు ప్రపంచానికి అత్యవసరమయిన నడిపింపును, మార్గ దర్శకత్వమును అది అందియ్యగలదు.

మత సంబంధవిషయాల్లో చెప్పే అధికారము, చేయించే అధి కారము ఎవరికి ఉన్నది? దీనికి జబాబిచ్చుటకు మనము బైబిలునొద్దకే వెళ్ళి క్రీస్తుయొక్క ఈ మాటలను విందము: "పరలోకమందును, భూమిమీదను నాకు సర్వాధికార మీయబడియున్నది" (మత్తయి 28:19). సమస్తాధికారము ఆయనకే చెందు ననుదానిని దయచేసి గమనించండి. తరువాత, ఆయనకున్న ఈ అధికారము పరలోకము నందును, భూమిమీదను ఉన్నదని ఆయన వక్కాణించినదానిని గమనించుము. ఇంకొక మాటలో చెప్పే అధికారము, ఆజ్ఞాపించే అధికారము, మననుండి కోరే అధికారము, గౌరవించబడి విధేయత చూపించబడే అధికారము ఆయనకున్నదని క్రీస్తు చెప్పుచున్నాడు. దేవుడా యధికారాన్ని ఆయనకు అనుగ్రహించి యున్నాడు. ఆయన నుండి దానిని ఎవడును తీసివేయలేడు. సరిగదా ఆయనను సవాలు చేసే హక్కుగాని, ఆయన స్థానమునకు పోటీపడే హక్కుగాని యెవ్వ నికీ లేదు. ఆయధికారమునుబట్టియే సర్వజనాంగములకు సువార్తను తీసికొని వెళ్ళుడి యని ఆయన తన అపొస్తలుల నాజ్ఞాపించెను.

క్రీస్తు అధికారముయొక్క ప్రాముఖ్యతను చూపించుటకును, ఆయన అధికారమును గుర్తించి ఆయనకు లోబడు అవశ్యకతను చూపించుటకును పేతురు యిట్లనెను: "మోషే యిట్లనెను - ప్రభు వైన దేవుడు నావంటి యొక ప్రవక్తను మీ సహోదరులలోనుండి మీకొరకు పుట్టించును; ఆయన మీతో ఏమిచెప్పినను అన్ని విషయ

ములలో మీరాయన మాట వినవలెను. ఆ ప్రవక్త మాట విననివాడు ప్రజలలో ఉండకుండ సర్వనాశనమగును" (అపొ.కా. 3:22, 23). ఆ ప్రవక్తయే యేసుక్రీస్తని అతడు చూపించెను (అపొ.కా. 3:26). అది నిజమైన యెడల ఆయన గాక వేరొక ప్రవక్తకు గాని, అధికారికిగాని చోటు లేనే లేదు. చెప్పే అధికారము, అందరినుండియు విధేయత కోరే అధికారము క్రీస్తుకున్నది. ఎవరయితే ఆయన మాట వినరో, ఆయన చిత్తమునకు లోబడరో వారు సర్వనాశనమగుదురు.

క్రీస్తుయొక్క సర్వోన్నతమైన అధికారమును వర్ణించే వచనములు బైబిలునందనేకము లున్నవి. ఉదాహరణకు ఆయన శరీరమయిన సంఘమునకు శిరస్సని చెప్పబడి యున్నది. క్రీస్తును గూర్చి చెబుతూ పౌలు ఇట్లు వ్రాసెను: "సంఘము అను శరీరమునకు ఆయనే శిరస్సు; ఆయనకు అన్నిటిలో ప్రాముఖ్యము కలుగు నిమిత్తము ఆయన ఆదియై యుండి మృతులలో నుండి లేచుటలో ఆదిసంభూతుడాయెను" (కొలస్స 1 : 18). ఎఫెసులోని క్రైస్తవులకు పౌలు ఇట్లు వ్రాసెను: "ఆయన క్రీస్తునందు వినియోగపరచిన బలాతిశయమును బట్టి విశ్వసించు మనయందు ఆయన చూపుచున్న తన శక్తి యొక్క అపరిమితమైన మహాత్మ్య మెట్టిదో మీరు తెలిసికొనవలెనని ... ఆయన ఆ బలాతిశయముచేత క్రీస్తును మృతులలో నుండి లేపి, సమస్తమైన ఆధిపత్యము కంటెను, అధికారము కంటెను, శక్తికంటెను, ప్రభుత్వము కంటెను ఈ యుగమునందు మాత్రమేగాక రాబోవు యుగమునందును పేరు పొందిన ప్రతి నామముకంటెను, ఎంతో హెచ్చుగా పరలోకమునందు ఆయన తన కుడి పార్శ్వమున కూర్చుండ బెట్టుకొని యున్నాడు. మరియు సమస్తమును ఆయన పాదముల క్రింద ఉంచి సమస్తముపైని ఆయనను సంఘమునకు శిరస్సుగా నియమించెను. ఆ సంఘము ఆయన శరీరము; సమస్తమును పూర్తిగా నింపుచున్నవాని సంపూర్ణతయై

యున్నది" (ఎఫెసీ 1:19_23). "క్రీస్తు సంఘమునకు శిరస్సై యున్న లాగున పురుషుడు భార్యకు శిరస్సై యున్నాడు. క్రీస్తే శరీరమునకు రక్షకుడై యున్నాడు" (ఎఫెసీ 5:23). శిరస్సు యొక్క ప్రయోజన మేమిటి? నడిపించుటకు, మార్గమును చూపించుటకు, ఆజ్ఞలను జారీ చేయుటకు, సభ్యులను వాటి ప్రకారము నడిపించుటకే గదా? ఎన్ని శిరస్సు లున్నవి? ఒకే ఒక్కటి. అదే క్రీస్తు. ఆ ఒకే శిరస్సు నడిపించు నిమిత్తము ఉన్న శరీరము ఒకే ఒక్కటి, అదే ఆయన సంఘము.

క్రీస్తే ప్రభువై యున్నాడు; ఆయన ప్రభువు గనుక తన ప్రజలను ఆయన సర్వాధికారము కలిగి పాలించుచున్నాడు. ఆయన జన్మించకముందే "ఆయన గొప్పవాడై సర్వోన్నతుని కుమారు డనబడును; ప్రభువైన దేవుడు ఆయన తండ్రియైన దావీదు సింహాసనమును ఆయన కిచ్చును. ఆయన యాకోబు వంశస్థులను యుగ యుగములు ఏలును; ఆయన రాజ్యము అంతము లేనిదై యుండును" అని చెప్పబడెను (లూకా 1 : 32, 33). క్రీస్తును గూర్చి బాప్తిస్మ మిచ్చు యోహాను ఇట్లు సాక్ష్య మిచ్చెను: "పైనుండి వచ్చువాడు అందరికి పైనున్నవాడు; భూమి నుండి వచ్చువాడు భూసంబంధియై భూసంబంధమైన సంగతులను గూర్చి మాటలాడును; పరలోకము నుండి వచ్చువాడు అందరికి పైగా నుండి తాను కన్నవాటిని గూర్చియు, విన్నవాటిని గూర్చియు సాక్ష్య మిచ్చును: ఆయన సాక్ష్యము ఎవడును అంగీకరింపడు. ఆయన సాక్ష్యము అంగీకరించినవాడు దేవుడు సత్యవంతుడను మాటకు ముద్రవేసి యున్నాడు. ఏలయనగా దేవుడు తాను పంపినవానికి కొలత లేకుండ ఆత్మ ననుగ్రహించును. గనుక ఆయన దేవుని మాటలే పలుకును. తండ్రి కుమారుని ప్రేమించుచున్నాడు గనుక ఆయన చేతికి సమస్తము అప్పగించి యున్నాడు" (యోహాను 3:31_35). క్రీస్తు యిట్లనెను: "తండ్రిని ఘనపరచునట్లుగా అందరును

కుమారుని ఘనపరచవలెనని తీర్పు తీర్చుటకు సర్వాధికారము కుమారునికి అప్పగించి యున్నాడు; కుమారుని ఘనపరచనివాడు ఆయనను పంపిన తండ్రిని ఘనపరచడు" (యోహాను 5:22, 23). చివరిగా, యేసునుగూర్చి పేతురు ఇట్లనెను. "ఆయన పరలోకమునకు వెళ్ళి దూతలమీదను అధికారులమీదను శక్తులమీదను అధికారము పొందినవాడై దేవుని కుడిపార్శ్వమున ఉన్నాడు" (1 పేతురు 3:22).

క్రీస్తు యొక్క సంపూర్ణాధికారమును గూర్చియు, అందరిపై ఆయనకున్న ప్రభుత్వమును గూర్చియు సూచించు అనేక వచనములను లేఖనముల నుండి మనము చూచుకొనవచ్చును. అంతే గాకుండ క్రీస్తు మాట్లాడెననియు, ఆయన మాటలు పరిశుద్ధాత్మావేశముచే లిఖింపబడవలెననియు, అవి బైబిలులోను ముఖ్యముగా క్రొత్త నిబంధనలోను లిఖింపబడెననియు నిరూపించుట కనేక వచనములను మనము చూపించి సమయమును వెచ్చించగలము. అది నిజమయిన యెడల క్రీస్తును ఆయన మాటలను సవాలు చేయుటకు నేను నీవు ఎవరము? ఉదాహరణకు 2 తిమోతి 3:16–17; 2 పేతురు 1:3; గలతీ 1:7–9; ప్రకటన 22:18, 19 లను చదువుము. అట్లయిన క్రీస్తుతోను ఆయన బోధలతోను సరిసమానముగ తూగగలవాడనని యెవడైనను ఎందుకు ఆలోచించవలెను? ఆయనతో సరితూగగలవాడెవడు? మన ఘనత విధేయతలకు పాత్రులగునట్లు వారేమి చెప్పగలరు? ప్రభువు మాటకంటె పైగా ఒక మనుష్యమాత్రుని మాటలను ఎవరైనా ఎట్లు గౌరవించగలరు? అయినను ఇది ఎల్లప్పుడు జరుగుచునే యున్నది. ఎందువలన? ఎందువలననగా ఈ ప్రజలు మత విషయాల్లో ఉన్న ఒకే ఒక్క అధికారి యగు క్రీస్తును గుర్తించలేనందువలన.

భక్తి మార్గములో మనము ఏమి చేయవలెనో చెప్పే యధికారము ఎవరికి ఉన్నది? అట్టి యధికారమును మానవమాత్రుడెవడయి

నను ఆరోపించుకొనగలడా? నేటి మనదినాల్లో ఎవడైనా మానవుని ద్వారా ప్రభువు పలుకుచున్నాడా? ఆయా సంఘములను స్థాపించి వాటిపై శిరస్సుగా యుండు నిమిత్తము వివిధ మానవులకు సెలవు ఇయ్యబడుచున్నదా? లేఖనములకు విరుద్ధముగా యున్న సిద్ధాంతము లను బోధించుటకు నేటి బోధకులకు అధికారమున్నదా? నీవెట్లు జవా బిచ్చినను సరేగాని, నేటి కాలపు మత ప్రపంచములో జరుగుచున్న సంగతి యిది. అందువలననే ఇంత గలిబిలి, ఇన్ని చీలికలు ఈనా డున్నవి.

మానవులందరిని బైబిలు నొద్దకు, సమస్తాధికారమును కలిగి యున్న ఆయన యొద్దకు, క్రీస్తు నొద్దకు మేము పిలుచుచున్నాము. ఆత్మావేశ లేఖనములను బైబిలుద్వారా ఆయన నీతో మాట్లాడు చుండగా ఆయన మాటలను మాత్రమే వినుము. ఆయన బోధకు లోబడి నిన్ను ఆయన సంఘముతో చేర్చనిమ్ము. ఆయన చిత్తమునకు లోబడుచూ యుండుము. మరియు "నన్ను నిరాకరించి నా మాటలను అంగీకరింపని వానికి తీర్పు తీర్చు వాడొకడు కలడు; నేను చెప్పిన మాటయే అంత్యదినమందు వానికి తీర్పు తీర్చును" అని ఆయన చెప్పిన దానిని జ్ఞాపక ముంచుకొనుము (యోహాను 12:48).

## మతాధికారము

—జాషువా గూటం

ప్రపంచములో జరుగు ప్రతిక్రియ వెనుక ఒక చట్టమున్నది. ఒక కాంట్రాక్టరు బిల్డింగును కట్టుచున్నయెడల అతనికీయబడిన ప్లాను ప్రకారము దానినతడు నిర్మించవలెను. లాయరొకడు ఒక కేసును వాదించుచున్నయెడల అతడు చట్టప్రకారము వాదించవలెను. విద్యా ర్థులు ఏదైనా ఆటను ఆడుచున్నయెడల వారు రూల్ ప్రకారము ఆడవలెను. నిజానికి మనము చేయు ప్రతి సంగతి కూడా ఏదో ఒక

# Christian Growth

*For more FREE sermon outlines and Bible study materials online, visit [https://christian-growth.com](https://christian-growth.com)*

Christian-Growth.com offers sermon outlines, Bible studies, PowerPoint files, and gospel literature to inform and encourage Christians in all walks of life and in every part of the world. These materials are offered freely to all who wish to grow in grace and in the knowledge of our Lord and Savior Jesus Christ (2 Peter 3:18) and bear in their lives the "fruit of the Spirit" (Galatians 5:22-23).

You may use, copy, or distribute these outlines offline provided you do it free of charge. We hope you visit us often to find biblical material for your personal Bible study, sermon preparation, or Bible class. If you wish to share your faith with others on a personal basis, we have tracts on many religious topics that you might find useful.